
షాపూర్‌నగర్ వివేకానంద హైస్కూల్‌లో టెంట్ నీడన నిలుచున్న ఓటర్లు


మల్లంపేట్‌లో పోలింగ్ బూత్‌ను సందర్శించి ఓటర్లకు అభివాదం చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్


బాచుపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతారెడ్డి


ఎన్నికల సరళిని పర్యవేక్షిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్


గాంధీనగర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ వద్ద ఎన్నికల బందోబస్తులో పోలీస్ సిబ్బంది


నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో క్యూలైన్‌లో ఓటర్లు


డి.పోచంపల్లిలో వృద్ధురాలిని తీసుకొస్తూ..


గాగిల్లాపూర్‌లో..


దూలపల్లిలో ఓటు వేయడానికి వచ్చిన బూరుగుబావి లింగమ్మ(98)


నాగార్జున స్కూల్‌లో దివ్యాంగురాలిని ఓటు వేసేందుకు తీసుకొస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది


కార్మిక నేత ముద్దాపురం మదన్‌గౌడ్‌తో కలిసి ఓటేసిన ఆయన తల్లి (86)


చింతల్‌లోని త్రివేణిస్కూల్ ఎదుట ఓటు వేసేందుకు గుమిగూడిన జనం

ఉదయం మందకొడిగా.. సాయంత్రం దండిగా..!

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో.. 2019లో 49.63 శాతం - 2024లో 49.10శాతం పోలింగ్

మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గానికి సోమవారం జరిగిన ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, రాజకీయ నాయకులు, ఎంపీగా పోటీ చేస్తున్న అభ్యర్థులు పోలింగ్ బూత్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఓటింగ్ సరళిని అధికారులు, పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పలువురు ఓటర్లు ఉదయం నుంచి క్యూ లైన్లలో నుంచి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. – కుత్బుల్లాపూర్


చింతల్ అక్షర స్కూల్‌లో.. కార్మికనేత చింతల నాగరాజు


ఓటు వేసిన దంపతులు


దుండిగల్‌లో క్యూ కట్టిన మహిళలు

మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గ పోలింగ్ వివరాలు

కూకట్‌పల్లి: మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల్లో సాయంత్రం 5గంటల వరకు 46.27 శాతం పోలింగ్ నమోదయ్యింది. ఈ నియోజకవర్గాల్లో అత్యధికంగా మేడ్చల్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో సాయంత్రం 5 గంటల వరకు 52.13 శాతం పోలింగ్ నమోదయ్యిందని అధికారులు తెలిపారు.



నియోజకవర్గం	పోలింగ్ శాతం
కూకట్‌పల్లి	47.32
ఎల్‌బీనగర్	46.11
మల్కాజ్‌గిరి	51.97
మేడ్చల్	57.20
కుత్బుల్లాపూర్	49.10
కంటోన్మెంట్	50.34
ఉప్పల్	47.91
మొత్తం	50.12

'నేను ఓటు వేశాను.. మరి మీరు వేశారా?'


గాంధీనగర్ ఠాగూర్ హైస్కూల్ వద్ద ఫొటోషూట్ ఫ్రేమ్

రంగారెడ్డినగర్: ఓటర్లలో చైతన్యం పెంచి ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల అధికారులు శాయశక్తులా కృషి చేశారు. రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి గాంధీనగర్‌లోని ఠాగూర్ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రం వద్ద 'నేను ఓటు వేశాను.. మరి మీరు వేశారా?' అనే నినాదంతో కూడిన ఫొటో షూట్ ఫ్రేమ్‌ను ఏర్పాటు చేశారు. సదరు ఫొటో ఫ్రేమ్‌లో ఓటు వేసిన వారు తమ ఫొటో దిగి మిగతా ఓటర్లకు సందేశాన్ని ఇచ్చేలా చర్యలు తీసుకోవడం విశేషం.


ఓటు వేసిన కాంగ్రెస్ నేత బండి శ్రీనివాస్‌గౌడ్ దంపతులు


రంగానగర్‌లో ఓటేసిన కొట్టె రాధిక సదానంద్


గాడిల్లాపూర్‌లో లైన్‌లో వేచి చూస్తున్న మహిళలు


ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ న్యాయవాది ఉప్పల అనిల్‌కుమార్

నిబంధనల ఉల్లంఘనలు


గాంధీనగర్‌లోని పోచమ్మ ఆలయం వద్ద ఓటర్ స్లిప్‌ల పంపిణీ సెంటర్ వద్ద గుమిగూడిన జనం

రంగారెడ్డినగర్: ఎన్నికలు ప్రశాంత వాతావరణం జరిగేందుకు అధికారులు నగర వ్యాప్తంగా 144 సెక్షన్‌ను అమలులోకి తెచ్చారు. ఈ నెల 12వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి సోమవారం సాయంత్రం 6గంటల వరకు ఎన్నికల ముగిసేంత వరకు ఐదుగురికి మించి జనం బహిరంగ ప్రదేశాల్లో, పోలింగ్ బూత్‌ల వెలుపల గుమిగూడి ఉండకూడదు. కానీ చాలా ప్రాంతాల్లో ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలు కొనసాగాయి. గాంధీనగర్‌లోని పోచమ్మ ఆలయంలో ఓ పార్టీకి చెందిన వారు ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేస్తుండగా పక్కనే నలుగైదుగుకు గూమిగూడారు. అది కూడా పోలింగ్ కేంద్రం సమీపంలోనే కావడం గమనార్హం. అదే విధంగా షాపూర్‌నగర్‌లోని వివేకానంద హైస్కూల్‌లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా వెలుపల పెద్ద సంఖ్యలో ప్రజలు కూర్చుని ఉండటం కనిపించింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది వీరిని అక్కడ నుండి పంపించకుండా చోద్యం చూడటం గమనార్హం.


షాపూర్‌నగర్‌లోని వివేకానంద హైస్కూల్ పోలింగ్ కేంద్రం వద్ద జనం

సమస్యాత్మక పోలింగ్ బూత్‌లను సందర్శించిన సైబరాబాద్ సీపీ


మగ్దూమ్‌నగర్‌లోని చైతన్య విద్యానికేతన్ స్కూల్‌లో పోలింగ్ బూత్‌ను సందర్శించిన సీపీ అవినాష్ మహంతి

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ బూత్‌లను సోమవారం సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి సందర్శించారు. మగ్దూమ్‌నగర్‌లోని చైతన్య విద్యానికేతన్ స్కూల్‌ను సందర్శించిన ఆయన ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ సరళిని దగ్గరుండి పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కమిషనర్ వెంట బాలానగర్ డీసీపీ శ్రీనివాస్‌రావు, ఏసీపీ హనుమంతరావు, జగద్గిరిగుట్ట సీఐ క్రాంతికుమార్ తదితరులు ఉన్నారు.


గాంధీనగర్‌లో పోలింగ్‌బూత్ సమీపంలో రాకపోకలను వాహనాలను నిషేధిస్తూ ఏర్పాటు చేసిన బారికేడ్‌లు


త్రివేణి స్కూల్‌లో కార్పొరేటర్ రషీదా బేగం, మహ్మద్ రఫీ


బాచుపల్లిలో భార్య శిరీషతో కలిసి ఓటేసిన కాసాని వీరేశ్


ఆదర్శ్‌నగర్‌లో ఓటర్ స్లిప్‌లను అందజేస్తున్న దృశ్యం


చంద్రానగర్‌లో ఓటు వేసిన పటాన్‌చెరువు కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి శ్యామ్‌గౌడ్


గాంధీనగర్ ఠాగూర్ హైస్కూల్‌లో పెద్ద సంఖ్యలో ఓటర్లు

ప్రతి రెండు గంటలకు 10 శాతం చొప్పున పెరిగిన పోలింగ్

కుత్బుల్లాపూర్: నియోజకవర్గంలో పోలింగ్ సరళి సంపూర్ణంగా ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో 49.10 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం పెద్ద ఎత్తున ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరగా మధ్యాహ్న సమయం వచ్చేసరికి ఓటింగ్ మంద కోడిగా సాగింది. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో మొత్తం 592 పోలింగ్ కేంద్రాలు ఉండగా అన్ని కేంద్రాల్లో సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరిగింది. కొన్ని పోలింగ్ స్టేషన్లలో రాత్రి 7 గంటల వరకు కొనసాగింది. అసెంబ్లీ అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు ఆయా పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటింగ్ సరళిని పరిశీలిస్తూ ముందుకు సాగారు.

ఓటింగ్ సరళి ఉదయం నుంచి ఇలా...

◆ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు 7.30 శాతం పోలింగ్ జరిగింది. 11 గంటల సమయానికి 17. 21 శాతం పోలింగ్ నమోదు కాగా మధ్యాహ్నం ఒంటిగంటకు 28. 36శాతం పోలైంది. ఇదే క్రమంలో మధ్యాహ్న సమయంలో మందకొడిగా సాగిన పోలింగ్ నేపథ్యంలో కేవలం ఏడు శాతం మాత్రమే నమోదు కావడంతో మూడు గంటల సమయానికి 35. 10శాతం నమోదు అయ్యింది. ఆ తర్వాత వేగం పుంజుకోవడంతో పోలింగ్ ముగిసే సమయానికి 49.10 నమోదయ్యింది. ఇలా సాయంత్రం వరకు ఓటింగ్ సరళి హెచ్చు తగ్గుల వారీగా కొనసాగింది.

బందోబస్తు పర్యవేక్షణలో సీపీ...

◆ అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ సరళి బందోబస్తు ఏర్పాట్లను సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి దగ్గరుండి పర్యవేక్షించారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన పోలీసులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట బాలనగర్ డీసీపీ శ్రీనివాసరావు ఆయా పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, ఏసీపీలు ఉన్నారు. సమస్యాత్మక ప్రాంతాలుగా ఉన్న 14 పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రత్యేక భద్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

ఉదయం నుంచి అభ్యర్థుల హడావిడి..

◆ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థులు సోమవారం ఉదయం నుంచి ఆయా ప్రాంతాల్లో తిరుగుతూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, పార్టీ ఇన్‌చార్జి కొలన్ హనుమంత్‌రెడ్డిలతో కలిసి ఆయా పోలింగ్ స్టేషన్లను సందర్శించగా బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సైతం ఎమ్మెల్యే వివేకానంద్‌తో కలిసి పర్యటించారు. బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సాయంత్రం వరకు పలు ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటింగ్ సరళిని పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

ఓటింగ్ శాతం పై ఆందోళన...

◆ నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా ప్రాంతాల వాసులు నివాసం ఉంటూ వస్తుండగా నగరంతో పాటు తమ సొంత ఊర్లో ఓటు హక్కు ఉండడంతో అత్యధిక శాతం జనాభా ఇతర ప్రాంతాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకునే పనిలో ఉండడంతో కుత్బుల్లాపూర్ ప్రాంతంలో ఓటింగ్ శాతం తగ్గిందనే చెప్పుకోవచ్చు. సుమారు 7. 24 లక్షల ఓట్లు ఉన్న ఈ ప్రాంతంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఓటింగ్ సరళిని చూస్తే స్పష్టంగా అర్థమవుతుంది. సీమాంధ్ర లు ఎక్కువగా నివాసం ఉండే ప్రాంతాల్లో ఓటింగ్ సరళి గణనీయంగా పడిపోయింది. నిజాంపేట్, ప్రగతినగర్, బాచుపల్లి ,చింతల్, కొంపల్లి ప్రాంతాల్లో ఈ ప్రభావం కనిపించింది.

వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు...

◆ అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద వృదులు, వికలాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నికల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కొంతమంది సిబ్బందిని నియమించి వారు ఓటు వేసిన తర్వాత తిరిగి వెళ్లే వరకు సౌకర్యాలు కల్పించారు. ఎటువంటి లైన్‌లో నిలబడకుండా మినహాయింపు ఇచ్చి నేరుగా వెళ్లి ఓటు వేసేందుకు ఏర్పాట్లు చేశారు.

రాత్రి 7 గంటల వరకు కొనసాగిన పోలింగ్..

◆ నియోజకవర్గంలో పలు పోలింగ్ స్టేషన్ల వద్ద ఓటర్లు బారులు తీరడంతో సాయంత్రం ఆరు తర్వాత అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు ఆదేశాలతో గేటుకు తాళాలు వేసి లోపల ఉన్న వారికి ఓటు హక్కు కల్పించారు. సుమారు 15 ప్రాంతాల్లో ఈ ప్రక్రియ కొనసాగినట్లు ఆయన తెలిపారు.


ఓటర్లు సొంత ఊళ్లకు వెళ్లడంతో బోసిపోయిన జీడిమెట్ల-షాపూర్‌నగర్ రోడ్డు..


బాచుపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటరు స్లిప్పు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్


షాపూర్‌నగర్‌లో ఓటు వేసిన సంక్షేమ సంఘాల వారితో కాంగ్రెస్ నేత చౌడ శ్రీనివాస్‌రావు


కొంపల్లిలో ఓటు వేసిన మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, మాజీ ఎంపీపీ కవిత


కుత్బుల్లాపూర్ సిద్దార్థ హైస్కూల్‌లో ఓటు వేసిన కార్పొరేటర్ తారచంద్రారెడ్డి, బీజేపీ నేత భరతసింహారెడ్డి


గాజులరామారం తత్వా హైస్కూల్‌లో ఓటేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్